# జాతీయవాదం ఆవిర్భావం

1. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిషు వారు ఎర్రకోటలో నిర్బంధించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ సభ్యులు?

– షానవాజ్ ఖాన్, షెహగల్, ధిల్లాన్

2. బ్రిటిషు ప్రభుత్వం భారతదేశానికి ఏ సంవత్సరంలో క్యాబినెట్ మిషన్ సభ్యులను పంపింది?

– 1946

3. క్యాబినెట్ మిషన్ సభ్యులెవరు?

– పెథిక్ లారెన్స్, సర్ స్టాఫర్డ్ క్రిప్స్, ఎ.వి.అలెగ్జాండర్

4. తాత్కాలిక ప్రభత్వాన్ని ఏర్పాటు చేయమని నెహ్రూని ఆహ్వానించినవారు?

– వైస్రాయ్ వేవెల్

5. భారతదేశాన్ని రెండుగా విభజిస్తూ ప్రణాళికను రూపొందించినవాడు?

– గవర్నర్ జనరల్ మౌంట్‌బాటన్

6. భారత రాజ్యాంగ సభకు ఏ సంవత్సరంలో ఎన్నికలు జరిగాయి?

– 1946

7. భారతీయ విద్యావంతుల్లో జాతీయ స్ఫూర్తి పెరగడానికి ప్రధాన కారణం?

– పాశ్చాత్య విద్యనభ్యసించడం

8. 'అమృత బజార్' పత్రిక సంపాదకులు?

– శిశిర్ కుమార్ ఘోష్

9. సురేంద్రనాథ్ బెనర్జీ సంపాదకత్వంలో వెలువడిన పత్రికలు?

– సంజీవని, బెంగాలీ

www.sakshieducation.com

10. సుబ్రమణ్య అయ్యర్ నాయకత్వంలో ప్రచురితమైన పత్రికలు?

– ది హిందూ, స్వదేశీ

11. కేశరి, మరాఠి పత్రికలను ప్రారంభించిన సంపాదకుడు?

– బాలగంగాధర్ తిలక్

12. 1866లోనే మొదటి భారతీయ రాజకీయ సంఘాన్ని నిర్వహించినవాడు?

– దాదాభాయ్ నౌరోజీ

13. పూనా సార్వజనిక సభను (1870) నిర్వహించినవాడు?

– గోవింద్ రనడే

14. సురేంద్రనాథ్ బెనర్జీ ఇండియన్ అసోషియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

– 1876

15. 1884లో మద్రాస్ మహాజన సభను ఎవరు ఏర్పాటు చేశారు?

– ఎం.వి. రాఘవాచారి, సుబ్రమణ్య అయ్యర్

16. బొంబాయి ప్రెసిడెన్సీ అసోషియేషన్ (1885) ను స్థాపించినవారు?

– ఫిరోజ్ షా మెహతా, తెలంగ్

17. భారత జాతీయ కాంగ్రెస్ ప్రథమ సమావేశం 1885 డిసెంబర్‌లో ఏ తేదీల మధ్య జరిగింది?

– 28 నుంచి 31 వరకు (గోకుల్‌దాస్ సంస్కృత కళాశాల, బొంబాయి)

18. మొదటి కాంగ్రెస్ సమావేశానికి(1885) ఎంతమంది ప్రతినిధులు హాజరయ్యారు?

– 72 మంది

19. భారత స్వాతంత్రోద్యమ ప్రథమ దశను ఎలా పిలుస్తారు?

– మితవాద జాతీయవాద దశ (1885 –1905)

20. అతివాద జాతీయవాద దశ కాలం?

– 1905 నుంచి 1919 వరకు

21. మితవాద జాతీయ నాయకుల పోరాట పద్ధతులు ఎలా ఉండేవి?

- సమావేశాలు జరపడం, ఫిర్యాదులు పంపడం, నిరసనలు తెలపడం

22. డ్రెయిన్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవాడు?

- దాదాభాయ్ నౌరోజీ

23. డ్రెయిన్ సిద్ధాంతం ఏంటి?

- భారతదేశ సంపదను బ్రిటిషు వారు ఎలా దోచుకుంటున్నారో ప్రజలకు తెలియజేయడం

24. 1906లో ఓ శక్తివంతమైన స్వదేశీ ఉద్యమం ఏ ప్రాంతంలో జరిగింది?

- మహారాష్ట్ర

25. శాసనసభలో అనధికార సభ్యుల సంఖ్యను పెంచి వారికి బడ్జెట్ మీద ప్రసంగించే హక్కు కల్పించిన చట్టం?

- 1897 భారత శాసన సభల చట్టం

26. భారత జాతీయ కాంగ్రెస్‌ను మైక్రోస్కోపిక్ మైనారిటీ ప్రతినిధిగా అభివర్ణించిన బ్రిటిష్ అధికారి?

- లార్డ్ డఫ్రిన్ (1887)

27. అవిధేయ బాబులు, రాజద్రోహులయిన బ్రాహ్మణులు, హింసాయుత విలన్‌లని బ్రిటిష్‌వారి చేత విమర్శించబడినవారు?

- భారత జాతీయ కాంగ్రెస్ నాయకులు

28. అతివాద నాయకుల ప్రధాన లక్ష్యం?

- స్వరాజ్యం సాధించడం

29. లాల్ బాల్, పాల్‌లు అంటే ఎవరు?

- లాలా లజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్

30. అతివాదులు సాధించవచిన ఘన విజయం ఏ చట్ట రూపకల్పనగా చెప్పవచ్చు?

- 1909 చట్టం (మింటో-మార్లే సంస్కరణలు)

31. జాతీయోద్యమ అతివాద దశకు చెందిన కార్యకలాపాల్లో ప్రధానమైన ఉద్యమాలు?

– వందేమాతర ఉద్యమం, స్వదేశీ బహిష్కరణ ఉద్యమం

32. స్వదేశీ బహిష్కరణ ఉద్యమాలను ఏ ఉద్యమంలో భాగంగా నిర్వహించారు?

– వందేమాతర ఉద్యమం

33. లార్డ్ కర్జన్ బెంగాల్ విభజనను ఏ రోజున ప్రకటించాడు?

– 1905 జులై 20

34. లార్డ్ కర్జన్ బెంగాల్‌ను ఏ ఏ ప్రాంతాలుగా విభజించాడు?

– తూర్పు బెంగాల్ అస్సాంను కలిపి ఒక ప్రావిన్స్, పశ్చిమ బెంగాల్ బీహార్, ఒరిస్సాలను మరో ప్రావిన్స్‌గా విభజించాడు.

35. వందేమాతర ఉద్యమం ఏ రోజున ప్రారంభమైంది?

– 1905 ఆగస్ట్ 7

36. వందేమాతరం నినాదం ఎవరి రచన, ఏ గేయంలోనిది?

– బంకించంద్ర చటర్జీ రాసిన మదర్‌లాండ్ లోనిది

37. జాతీయ నాయకులు 1905 అక్టోబర్ 16ని జాతీయ సంతాప దినంగా ప్రకటించడానికి కారణం?

– ఆ రోజు బెంగాల్ విభజన అమలులోకి వచ్చిన రోజు

38. ప్రజలు ఏ ఉద్యమంలో భాగంగా కాళ్లకు చెప్పులు లేకుండా నడిచి గంగలో స్నానం చేశారు?

– వందేమాతర ఉద్యమం

39. వందేమాతర ఉద్యమ ప్రచారానికి ఆంధ్ర ప్రాంతంలో పర్యటించిన జాతీయ నాయకుడు?

– బిపిన్ చంద్రపాల్

40. బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్‌ను ఏర్పాటు చేసినవారు?

– పి.సి. రాయ్

www.sakshieducation.com

41. వందేమాతర ఉద్యమంలో పాల్గొన్నందుకు 1907లో బ్రిటిష్ పాలకుల చేత దేశ బహిష్కరణకు గురైనవారు?

– లాలా లజపతి రాయ్, అజిత్‌సింగ్

42. వందేమాతర ఉద్యమానికి మద్దతిచ్చినందుకు ఆంధ్రాలో అరెస్టయిన నాయకుడు?

– గాడిచర్ల హరిసర్వోత్తమ రావు

43. విప్లవాత్మక ఉగ్రవాదానికి ఆకర్షితులైన భారతీయ నాయకులు అనుసరించిన పద్ధతులకు ఆదర్శం?

– రష్యాలోని విధ్వంసవాదులు అనుసరించిన విధానాలు

44. న్యాయమూర్తి కింగ్ ఫోర్డ్‌పై బాంబు వేసిన అతివాద ఉగ్రవాద నాయకులు?

– ప్రఫుల్‌చక్రీ, కుదిరామ్‌బోస్

45. మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొనడానికి ప్రయత్నిస్తున్న బ్రిటిషు వారికి భారత్‌లో మద్దతిచ్చిన నాయకులు?

– భారత జాతీయవాద నాయకులు

46. మొదటి ప్రపంచ యుద్ధంలో టర్కీ అనుసరించిన తీరును వ్యతిరేకించిన బ్రిటిష్ ప్రభుత్వం టర్కీ సుల్తాన్‌ను ఎలా అవమానపర్చింది?

– అయనుకున్న ఖలీఫా బిరుదును రద్దు చేసింది

47. స్వపరిపాలన (హోమ్‌రూల్) ఉద్యమాన్ని ప్రారంభించినవారు?

– అనిబీసెంట్, తిలక్

48. అనిబీసెంట్ భారతదేశానికి ఏ సంవత్సరంలో వచ్చారు?

– 1893లో

49. దివ్యజ్ఞాన సమాజం ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

– అడయార్ (తమిళనాడు)

50. అనిబీసెంట్ ఇండియాకు ఎందుకు వచ్చింది?

– దివ్యజ్ఞాన సమాజం సందేశాన్ని ప్రచారం చేయడానికి

51. అనిబీసెంట్ హోమ్‌రూల్ లీగ్‌ను ఎక్కడ, ఎప్పుడు ప్రారంభించింది?

– మద్రాస్‌లో, 1916 సెప్టెంబర్‌లో

52. హోమ్‌రూల్ లీగ్ స్థాపనలో అనిబీసెంట్‌కు సహకరించిన భారతీయులు?

– జి.ఎస్. అరుండేల్, రామస్వామి అయ్యర్, బి.పి.వాడియా

53. మహారాష్ట్రలో హోమ్‌రూల్ ఉద్యమాన్ని నిర్వహించినవాడు?

– తిలక్

54. హోమ్‌రూల్ ఉద్యమాన్ని అణిచి వేయాలని ప్రయత్నించిన వైస్రాయ్?

– జేమ్స్ ఫోర్డ్

55. 1917లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో అధ్యక్షులుగా ఎన్నికైంది?

– అనిబీసెంట్

56. హోమ్‌రూల్ ఉద్యమం ఏ సంవత్సరంలో ముగిసింది?

– 1918

57. ప్రావిన్స్‌లలో ద్వంద్వపాలన పద్ధతిని ఏ చట్టం ద్వారా ప్రవేశపెట్టారు?

– 1919 భారత ప్రభుత్వ చట్టం (మాంటేగ్-చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు)

58. 1919 చట్టం ప్రకారం రిజర్వ్‌డ్ అంశాలు, బదిలీ అంశాలు ఎవరి చేతిలో ఉంటాయి?(వరుసగా)

– గవర్నర్ జనరల్, శాసన వ్యవస్థ

59. కేంద్రలో ద్వంద్వ సభలు ఏర్పడటానికి కారణమైన చట్టం?

– 1919 భారతప్రభుత్వ చట్టం

60. రౌలత్ చట్టం (1919) సారాంశం?

– ఏ వ్యక్తినైనా నేరవిచారణ చేయకుండా జైలులో పెట్టే అధికారం ప్రభుత్వానికి ఇవ్వడం

61. మహాత్మగాంధీ ఏ సంవత్సరంలో జన్మించారు?

– 1869

62. గాంధేయ దశగా పేర్కొన్న కాలం?

– 1919–1947

63. గాంధీ దక్షిణాఫ్రికా నుంచి భారత్‌కు ఏ సంవత్సరంలో తిరిగి వచ్చాడు?

– 1915

64. 1916లో గాంధీ సబర్మతీ ఆశ్రమాన్ని ఎక్కడ స్థాపించారు?

– అహ్మదాబాద్

65. బీహార్‌లోని చంపారన్‌లో రైతులు ఏ పద్ధతికి వ్యతిరేకంగా పోరాడారు?

– తీన్‌కథియా

66. తీన్‌కథియా పద్ధతి అంటే?

– రైతులు తమ భూముల్లో పెంచిన నీలి పంటను బ్రిటిష్‌వారు నిర్ణయించిన ధరకే అమ్మాలి.

67. బీహార్‌లోని చంపారన్ సత్యాగ్రహానికి మద్ధతునిచ్చి విజయవంతం చేసిన నాయకుడు?

– గాంధీజీ

68. 1918లో పంటలు పండకపోయినా పన్నులు చెల్లించమని రైతులను వేధిస్తున్న రెవెన్యూ అధికారులపై గాంధీ ఏ ప్రాంతంలో సత్యాగ్రహం ప్రదర్శించాడు?

– కైరా (గుజరాత్)

69. అహమ్మదాబాద్ మిల్లులోని కార్మికుల జీతాలను పెంచడానికి గాంధీ ఎప్పుడు ఉద్యమించాడు?

– 1918లో

70. అమృతసర్‌లోని జలియన్ వాలాబాగ్‌లో ప్రజలందరూ సమావేశమవడానికి కారణం?

– రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించిన పంజాబ్‌కు చెందిన డా.సత్యపాల్, డా.సైపుద్దీన్ కిచ్లూలను బ్రిటిషువారు అరెస్టు చేశారు. దీనికి నిరసనగా అమృతసర్‌లో ప్రజలు ఉద్యమించారు. దీంతో ప్రజలపై

జరిపిన కాల్పులకు నిరసనగా జలియన్ వాలాబాగ్‌లో 1919 ఏప్రిల్ 13న సమావేశమయ్యారు.

71. సహాయ నిరాకరణ ఉద్యమాన్ని గాంధీ ఎప్పుడు ప్రారంభించాడు?

– 1920 ఆగస్టు 31న

72. తిలక్ స్వరాజ్ నిధిని ఎందుకు ప్రారంభించాడు?

– సహాయ నిరాకరణ ఉద్యమానికి ఆర్థిక సాయం చేయడానికి

73. ఆంధ్రలో పన్నుల నిరాకరణోద్యమాలు ఎక్కడెక్కడ జరిగాయి?

– పెదనందిపాడు, చీరాల–పేరాల, పల్నాడు

74. మోప్లా తిరుగుబాటు ఎక్కడ జరిగింది?

– కేరళ

75. మోప్లా తిరుగుబాటు ఎవరికి వ్యతిరేకంగా జరిగింది?

– జమిందారీ విధానానికి

76. గాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని హఠాత్తుగా రద్దు చేయడానికి కారణమైన సంఘటన?

– చౌరీచౌరా సంఘటన, గోరఖ్‌పూర్, ఉత్తరప్రదేశ్

77. చౌరీచౌరా సంఘటన ఏ రోజున జరిగింది?

– 1922 ఫిబ్రవరి 22

78. చౌరీచౌరాలో ఏం జరిగింది?

– రైతులు శాంతియుతంగా చేస్తున్న ఊరేగింపుపై పోలీసులు కాల్పులు జరపగా ఉద్యమకారులు పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి 22 మంది పోలీసులను సజీవ దహనం చేశారు.

79. కాంగ్రెస్ ఖిలాఫత్ స్వరాజ్య పార్టీ అధ్యక్షుడు, కార్యదర్శి ఎవరు? (వరుసగా)

– సి.ఆర్.దాస్, మోతీలాల్‌నెహ్రూ

80. స్వరాజ్ పార్టీ ఏ ఎన్నికల్లో పోటీ చేసింది?

– 1923లో జరిగిన ఎన్నికలు

81. భారత స్వాతంత్రోద్యమంలో 1924లో విప్లవాత్మకమైన ఉగ్రవాద ఉద్యమం పునరుద్ధరించడానికి కారణం?

– సహాయ నిరాకరణ ఉద్యమం విఫలమవ్వడం

82. హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ ఏ సంవత్సరంలో ఏర్పాటయింది?

– 1924

83. లాలా లజపతిరాయ్ మీద లాఠీచార్జికీ, అతని మరణానికి కారణమైన బ్రిటిషు పోలీస్ అధికారిని హత్య చేసిన భారతీయులు?

– భగత్‌సింగ్, చంద్రశేఖర్, రాజ్‌గురు

84. కేంద్ర శాసనసభలో భగత్‌సింగ్, భతుకేశ్వర్ దత్‌లు ఏ రోజున బాంబు విసిరారు?

– 1929 ఏప్రిల్ 8

85. 1931 మార్చి 23న భగత్‌సింగ్‌తో పాటు ఎవరిని ఉరి తీశారు?

– రాజ్‌గురు, సుఖ్‌దేవ్

86. సంపూర్ణ స్వరాజ్యమే లక్ష్యమని నెహ్రూ నివేదిక ఏ సంవత్సరంలో ప్రకటించింది?

– 1929

87. నెహ్రూ నివేదికను రూపొందించినవారు?

– మోతీలాల్ నెహ్రూ

88. నెహ్రూ నివేదికను ఎందుకు రూపొందించారు?

– సైమన్ కమీషన్‌కు నిరసనగా

89. పూర్ణ స్వరాజ్యమే కాంగ్రెస్ లక్ష్యమని ఏ సమావేశంలో ప్రకటించారు?

– లాహోర్

90. పూర్ణ స్వరాజ్య తీర్మానాన్ని ప్రకటించిన లాహోర్ సమావేశానికి అధ్యక్షత వహించినవారు?

– జవహర్‌లాల్ నెహ్రూ

www.sakshieducation.com

91. రెండో రౌండ్ టేబుల్ సమావేశాల్లో కాంగ్రెస్, బ్రిటిషు వారికి మధ్య చర్చలు విఫలం కావడానికి కారణం?

– మెక్‌డొనాల్డ్ ప్రకటించిన కమ్యూనల్ అవార్డు

92. కమ్యూనల్ అవార్డుకు నిరసనగా నిరాహార దీక్షను చేపట్టిన నాయకుడు?

– గాంధీజీ

93. కమ్యూనల్ అవార్డుకు మద్ధతిచ్చినవారు?

– అంబేద్కర్

94. కమ్యూనల్ అవార్డు ఉద్దేశం ఏంటి?

– కుల ప్రాతిపదికన దళితులకు ప్రత్యేక ఎలక్టోరేట్‌లను ఏర్పాటు చేయడం

95. పూనా ఒడంబడిక ఏ సంవత్సరంలో జరిగింది?

– 1932

96. పూనా ఒడంబడిక ఎవరి మధ్య జరిగింది?

– గాంధీ, అంబేద్కర్

97. పూనా ఒడంబడికలో ప్రధానంగా ఏం ఉంది?

– కమ్యూనల్ అవార్డును రద్దు చేయడం, శాసన సభలో దళిత వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచడం

98. మొదటి ప్రపంచ యుద్ధం ఏ సంవత్సరంలో ప్రారంభమయింది?

– 1914లో

99. రెండో ప్రపంచ యుద్ధం ఏ సంవత్సరంలో ప్రారంభమయింది?

– 1939లో

100. ఆగస్టు ప్రతిపాదనను ప్రకటించినవాడు?

– లార్డ్ లిన్‌లిత్‌గో(1940)

www.sakshieducation.com

101. ఆగస్టు ప్రతిపాదన ముఖ్య ఉద్దేశం?

– రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిషు వారికి మద్దతుగా భారతీయులు పాల్గొనేలా వారిని ప్రలోభపెట్టడం

102. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు గురించి మొదట ప్రతిపాదించినది?

– క్రిప్స్ కమిషన్–1942

103. క్విట్ ఇండియా ఉద్యమం ఎప్పుడు ప్రారంభమయింది?

– 1942 ఆగస్టు

104. ముస్లీం లీగ్ ఏ సంవత్సరం నుంచి పాకిస్తాన్ ఏర్పాటు కోసం డిమాండ్ చేస్తుంది?

– 1940

105. పాకిస్తాన్ సాధనే తమ అంతిమ లక్ష్యమని ముస్లీం లీగ్ ఏ సంవత్సరంలో ప్రకటించింది?

– 1943

106. ముస్లీం లీగ్‌తో రాజీ ఫార్ములాను రూపొందించినవారు?

– సి.రాజగోపాలచారి (1944), బాబుల్ భాయ్ దేశాయ్

107. లార్డ్ వేవెల్ ప్రతిపాదనలను ఏ సమావేశంలో వెల్లడించారు?

– సిమ్లా అఖిల పక్ష సమావేశం(1945)

108. వేవెల్ ప్రణాళిక విఫలమవ్వడానికి కారణం?

– కార్యనిర్వాహక మండలిలోని ముస్లీం సభ్యులను ముస్లీం లీగ్ మాత్రమే నామినేట్ చేస్తుందని జిన్నా పట్టుబట్టడం వల్ల

109. వేవెల్ ప్రణాళిక ఏంటి?

– కేంద్ర కార్యనిర్వాహక మండలిలో హిందూ, ముస్లీంలకు సమాన ప్రాతినిధ్యం కల్పించడం

110. భారత జాతీయ సైన్యం (ఇండియన్ నేషనల్ ఆర్మీ)ని ఏర్పాటు చేయాలని మొదటిసారిగా అభిప్రాయపడినవాడు?

– మోహన్‌సింగ్

www.sakshieducation.com

111. మోహన్ సింగ్ ఇండియన్ నేషనల్ ఆర్మీని ఏ దేశ సహాయంతో నిర్మించాడు?

– జపాన్

112. ఇండియన్ నేషనల్ ఆర్మీలో సుభాష్ చంద్రబోస్ ఏ సంవత్సరంలో చేరాడు?

– 1943

113. సుభాష్ చంద్రబోస్ తాత్కాలిక స్వేచ్ఛా భారత ప్రభుత్వాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?

– సింగపూర్

114. ఎక్కడ జరిగిన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ మరణించాడని విశ్వసిస్తున్నారు?

– టోక్యో

115. 1946లో క్యాబినెట్ మిషన్‌ను భారత్‌కు పంపిన ఇంగ్లండ్ ప్రధానమంత్రి?

– అట్లీ

116. మొదట బ్రిటన్ భారతదేశానికి ఎప్పటి వరకు అధికారాన్ని బదలాయిస్తుందని ప్రకటించింది?

– 1948 జూన్

117. ముస్లీం లీగ్ పాకిస్తాన్ కోసం ఏ రోజున ప్రత్యక్ష చర్య దినంగా జరుపుకుంది?

– 1946 ఆగస్టు 16

118. మౌంట్ బాటన్ తన ప్రణాళికను ఎప్పుడు రూపొందించాడు?

– 1947 జూన్

119. గాంధీజీ ఏ సంవత్సరంలో చనిపోయాడు?

– 1948

120. భారత యూనియన్‌లో చేరడానికి అంగీకరించని స్వదేశీ సంస్థానాలు?

– జమ్మూకాశ్మీర్, హైదరాబాద్, జునాగఢ్

121. పోలీస్ చర్య ద్వారా భారత యూనియన్‌లో కలిసిన స్వదేశీ సంస్థానం?

– హైదరాబాద్

122. 1956లో పుదుచ్చేరిని భారతదేశానికి అప్పగించిన విదేశీయులు?

– ఫ్రెంచివారు

123. పోర్చుగీసువారు గోవాను ఏ సంవత్సరంలో వదిలి వెళ్లారు?

– 1961

124. భారతదేశానికి వచ్చిన విదేశీయుల్లో మొదటివారు, దేశాన్ని వదిలి వెళ్లిపోయిన చివరి వారు?

– పోర్చ్‌గీస్‌వారు

125. తమ పాలకుడిపై ప్రజలు తిరుగుబాటు చేయడం ద్వారా ఏ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయింది?

– జునాగఢ్

www.sakshieducation.com